

2 లో

# మార్కాపురంలో పోలీసుల కార్డినల్ సెర్చ్

## - 17 వాహనాలు సీజ్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 21 మంగళవారం సంపుటి : 28 సంచిక : 124

# ఏపీజీబీ అర్ ఎం గా బాధ్యతలు స్వీకరించిన రఘురాం



అగ్ని న్యూస్,మార్కాపురం:
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ గా మహేశ్వరం రఘురాం సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈయన కడప కేంద్ర కార్యాలయం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ రీజినల్ మేనేజర్ గా పని చేస్తున్న శ్రీనివాస్ ప్రసాదు కడప జిల్లా రీజినల్ మేనేజర్ గా బదిలీపై వెళ్లారు. నూతన అర్ ఎం గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఏపీజీబీ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది శాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా తమ శాఖలు గ్రామీణ ప్రాంతాలలో చిన్న సన్నకారు రైతులకు,చిరు వ్యాపారులకు, సామాన్య పేద రైతులకు బాసటగా నిలుస్తూ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన రీజినల్ మేనేజర్ గా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా మహేశ్వరం రఘురాం కు కార్యాలయం సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు శివారులోని (టంగుటూరు) రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం.ల సెంట్రలైజ్డ్ స్ట్రాంగ్ రూములను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ. ఎస్. దినేష్ కుమార్ సోమవారం సందర్శించారు. జూన్ నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం కూడా ఇక్కడే ఉన్నందున కౌంటింగ్ హాల్స్ కోసం చేస్తున్న ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం.లు స్టోర్ చేసినందున ఈ ప్రాంగణానికి సాయుధ బలగాలతో మూడంచెల భద్రతను కల్పించామన్నారు. ప్రాంగణం మొత్తాన్నీ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంచామన్నారు. ఐ.డి. కార్డులను పరిశీలించి,క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే ఇందులోకి సిబ్బందిని అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపునకు అనుగుణంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు,అందులో టేబుల్స్ వేసే విధానం, పార్కింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు విషయంలో సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు. ఈ ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పోటీ చేసిన అభ్యర్థులు, వారి తరఫున 2 లో

# ఇష్టా రాజ్యాంగా ...

# రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు

## - ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

## - పట్టించుకోని ప్రణాళిక విభాగం అధికారులు



అగ్ని న్యూస్,గిద్దలూరు:పట్టణంలోని స్థానిక యూనియన్ బ్యాంక్‌రోడ్డు ప్రతిరోజు రద్దీ ఉండే ప్రాంతం. ఈ ప్రాంతంలో ఒక నూతన బిల్డింగ్ వారు రోడ్డుపై ఒకవైపు బిల్డింగ్ మెటీరియల్ సామాన్లు,మరో వైపు ఆ బిల్డింగ్ లో ప్రభుత్వ బ్యాంకు కళాశాల నిర్వహిస్తున్నారు. కళాశాలకు బ్యాంకు కు వచ్చే వారు రోడ్లపైనే వాహనాలు నిలిపి వెళ్లడం, ఒక కారును కూడా అక్కడే పార్కింగ్ చేయడం మిగిలిన వాహన దారులకు దారి లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చూసి చూడనట్లుగా నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నరని ప్రజలు వాపోతున్నారు.

# నెమలిగుండానికి చేరుకుంటున్న వరదనీరు



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయ సమీపంలో ఉన్న నీటిగుండానికి వరదనీరు వచ్చి చేరుతోంది.కొద్దిరోజులుగా ఎగువన ఉన్న అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటి గుండానికి వరద నీరు వచ్చి చేరుతోంది. ఆదివారం నీటి గుండాన్ని సందర్శించేందుకు సందర్శకులు ఆలయానికి పోటెత్తారు. వేసవికాలంలో నీటి గుండానికి నీరు వచ్చి చేరుతుండడంపై సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మార్కాపురంలో పోలీసుల కార్డినల్ సెర్చ్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో తెల్ల వారుజాము నుంచి ఏకలవ్య నగర్, ఎస్టేట్ కాలనీలలో రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సరైన పత్రాలు లేని 17 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి యం వి ఐ కి అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్

మొదటి పేజీ తరువాయి

ఏజెంట్లుగానీ, ప్రతినిధులుగానీ తమ ఐ.డీ. కార్డులను చూపించి ఇందులో కూర్చుని సి.సి. కెమెరాల ద్వారా స్ట్రాంగ్ రూముల వద్ద పరిస్థితిని పరిశీలించవచ్చని కలెక్టర్ చెప్పారు. కౌంటింగ్ సిబ్బందికి కూడా ఈ ప్రాంగణంలోనే త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట గిద్దలూరు ఆర్.ఓ. డి.నాగజ్యోతి, ఇతర అధికారులు ఉన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయంలో వై జె పోలి రెడ్డి రిటైర్డు టీచర్ లైబ్రేరియన్ ఎన్ యం ప్రసన్నకుమారి ల ఆధ్వర్యంలో చదవడం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత కథలు చెప్పించడం,కథలు చదివించడం,రాయడం జరిగింది. పిల్లలతో చెస్, వైకుంఠ పాళి, చైర్రసు, ఖో-ఖోఆటలు ఆడించారు. ఈ కార్యక్రమం లో 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్నారులు వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము




అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు జి.వి.శివారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుస్తకములు చదవడం, చదరంగంలో మెలుకువలు నేర్చుకోవడం, యోగా నేర్చుకోవడం, కథలు వినడం, ఆటలు ఆడుకోవటం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 16 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు వర్ధంతి నిర్వహించిన బ్రాహ్మణ సేవా సమితి



అగ్ని న్యూస్,ఒంగోలు: బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. లాయరు పేట, రైతు బజార్ కూడలి లో ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళి అర్పించారు. బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి శేషయ్య , 35 డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య, బ్రాహ్మణ సేవాసమితి కోశాధికారి పింగళి పూర్ణచంద్రావు, బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు ముద్దులూరి ప్రేమ్ హరినాథ్, మైనంపాటి సాయికుమార్ 28వ డివిజన్ అధ్యక్షులు నీలం రాజు రాఘవ, త్రోవగుంట చందు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్, సెర్చ్ నిర్వహించిన పోలీసులు

## - సరైన పత్రాలు లేని 193 బైకులు, ఒక ఆటో సీజ్




అగ్ని న్యూస్, ఒంగోలు: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు ఒంగోలు వన్ టౌన్, సింగరాయకొండ, చీమకుర్తి, ఎస్ఎన్ పాడు, దర్శి, పొదిలి, త్రిపురాంతకం, పీసీ పల్లి, సీయస్ పురం, మర్రిపూడి, మార్కాపురం టౌన్, కంభం, గిద్దలూరు, కొమరోలు, పి.చెరువు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలు,కాలనీలలో సోమవారం పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ ,సెర్చ్ లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామా శివారులు, అనుమానిత వ్యక్తులు,పాత నేరస్తుల ఇళ్ళు, పలు షాపులు, గడ్డివాములు ఇతర ప్రాంతాల్లో అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, వ్యాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు,వాహనాలు మొదలైన వాటివి గుర్తించుటకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, కొత్త, అనుమానం ఉన్న వ్యక్తులను ఆరా తీశారు. ఈ కార్డన్ , సెర్చ్ లో వాహనాల రికార్డులను పరిశీలించి సరైన పత్రాలు లేని 193 మోటార్ సైకిళ్ళు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 లేదా 100 కు తెలియజేయాలని కోరారు.ఈ కార్డన్ సెర్చ్ లో సబ్ డివిజన్ ల సీఐలు, ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు లో కార్డెన్ సెర్చ్



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజక వర్గంలో పోలీసులు సోమవారం ఏకధాటిగా కార్డెన్ సెర్చ్ లు నిర్వహించారు. గిద్దలూరు లోని జగనన్న కాలని, కంభం అర్బన్ కాలనీ, కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామాలలో కార్డెన్ సెర్చ్ లు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కార్డెన్ సెర్చ్ లు నిర్వహించామని అధికారులు వెల్లడించారు.

# రైల్వే బ్రిడ్జి మరమ్మతుల కారణంగా రాకపోకలు నిలుపుదల



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నుండి అంబవరం వెళ్ళే దారిలో ఉన్న రైల్వే బ్రిడ్జి తేదీ 21వ తేదీ నుండి 3 వ తేదీ వరకు మరమ్మతుల కారణంగా మూసి వేయబడింది. గిద్దలూరు నుంచి అంబవరం, జయరాంపురం, ఎల్లుపల్లె, ఎంగ్రెడ్డి పల్లె గ్రామ ప్రజలు మరమ్మతులు ముగిసిన తర్వాత నుండి అయ్యప్ప స్వామి గుడి సమీపంలో ఉన్న పాముల పల్లె రోడ్డును ఉపయోగించాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు అందరూ సహకరించాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు: స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో సోమవారం సి ఐ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. గిద్దలూరు పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ అవగాహన సమావేశం లో సీఐ వీర సోమయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ లో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా సహకరించిన రాజకీయ పార్టీ ల నాయకులకు అభినందించారు. అలాగే రాబోయే ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## - 13 మద్యం సీసాలు,ద్విచక్ర వాహనం స్వాధీనం



అగ్ని న్యూస్, గిద్దలూరు: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు గిద్దలూరు సెబ్ సిఐ, వారి సిబ్బంది తో కలిసి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గిద్దలూరు పట్టణంలో మద్యం విక్రయిస్తున్న రాచర్ల కు చెందిన హెచ్ కోటేశ్వర రావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 750ఏంఎల్ పరిమాణం కలిగిన 13 లిక్కర్ బాటిల్స్ ను ఒక ద్విచక్ర వాహనం ను సీజ్ చేసి వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగిందనీ ఎస్ ఈ బి అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో గిద్దలూరు సెబ్ సిఐ ఎస్ కొండారెడ్డి,వారి సిబ్బంది యం మాధవరావు, ఎస్ డి. రిజ్వాను,జి. వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపులో అల్లర్లకు పాల్పడితే

# కఠిన చర్యలు



అగ్ని న్యూస్,బేస్తవారిపేట: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో కంభం సీఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా జరిగేందుకు సహకరించిన గ్రామస్తులను సీఐ రామకోటయ్య అభినందించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా గ్రామంలో ఎవరు కూడా అల్లర్లకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అల్లర్లకు పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ జారీపై కొత్త నిబంధనలు




అగ్ని న్యూస్, విజయవాడ: ప్రైవేటు సంస్థల్లోనూ డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేలా కేంద్రం జూన్ 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకురానుంది. అన్ని సదుపాయాలున్న ప్రైవేటు సంస్థలు డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి, సర్టిఫికెట్లు ఇవ్వొచ్చు. 4 వీలర్ టెస్ట్ నిర్వహించాలంటే ప్రైవేటు డ్రైవింగ్ సెంటర్ కి 3 ఎకరాల స్థలం, ట్రైనర్లకు హైస్కూల్ విద్య, ఐదేళ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలి. లైట్ వెహికల్స్ కి 29 గంటలు, హెవీ వెహికల్స్ కు 39 గంటల శిక్షణ తప్పనిసరి అని అధికారులు తెలిపారు.

# ఇదా స్ట్రాంగ్‌రూమ్..!



## - టార్పాలిన్ కప్పి ఉంచిన గదిలో ల పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు

అగ్ని న్యూస్, బాపట్ల: టార్పాలిన్ కప్పి ఉంచిన కార్యాలయ గది బాపట్ల శాసనసభ నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ పెట్టెలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్. బాపట్ల తహసీల్దారు కార్యాలయంలోని ఈ గదిని గతంలో వీఆర్వోలు ఉపయోగించుకునేవారు.వర్షాలు పడే సమయంలో పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో కొంతకాలంగా సిబ్బంది ఎవరూ దీనిలో ఉండట్లేదు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ఆనుకుని ఉన్న ఈ గదిలోనే ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ బాక్సులు ఉంచడంతో వాటి భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి గదిలో పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఉంచడంపై రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా 2,899 పోస్టల్ బ్యాలెట్ ల ఓట్లకు గాను 2,719 పోలయ్యాయి.

# ఓటు అమ్ముకున్న ఎస్ఐ సస్పెన్షన్




అగ్ని న్యూస్, గుంటూరు:డబ్బుకు ఓటును అమ్ముకోవద్దని చెప్పాల్సిన ఎస్ఐ తన ఓటు అమ్ముకుని సస్పెండ్ అయ్యారు. మంగళగిరి టౌన్ ఎస్సై ఖాజా బాబుకు ప్రకాశం జిల్లా కురిచేడులో ఓటు ఉంది. ఎస్ఐ తో ఓటు వేయిస్తామనిఆయన బంధువులు ఓ పార్టీ నాయకుడి నుంచి రూ.5 వేలు తీసుకుని.. ఎస్ఐ కి ఆన్లైన్లో పంపారు. ఆ తర్వాత డబ్బులు పంచుతూ సదరు నాయకుడు పోలీసులకు చిక్కాడు. విచారణలో ఎస్ఐ కి నగదు పంపినట్లు తేలింది. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)